తెలంగాణ రాష్ట్రం చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం మరో 50 లక్షల విధుల మంజూరు





శుక్రవారం 6 నవంబర్ 2026 పేజీలు : 8

ఆదిలాబాద్‌లో కలకలం





ఆదిలాబాద్ రిమ్స్ లో 4 వెంటిలేటర్ల చోరీ

ప్రతి వార్డులో సీసీ కెమెరా లు ఉన్న ప్రయోజనంసున్నా

ఇంటి దొంగలే ఈ పనికి ఒ డిగట్టారని అనుమానం

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రింగ్స్ డైరెక్టర్

విచారణ ప్రారంభించిన పో లీసులు

రిమ్స్ డైరెక్టర్ పై కలెక్టర్ ఆగ్రహం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన మరువకముందే ఆదిలాబాద్ రిమ్స్‌లో మరో ఘటన చోటు చేసుకుంది. సినీ పక్కిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెంటి లే టర్లను దొంగలించడం కల కలం రేపుతోంది. ఆసుపత్రి లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ గార్డులు, పోలీసులు ఉన్న ప్పటికీ ఈ చోరీ జరగడం కలకలం రేపుతోంది. ప్రతి వార్డులోనూ సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడా నికి ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల జరిగిన వెంటి లేటర్ల చోరీ పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో భద్రతా వైఫల్యాలు మ రోసారి వెలుగులోకి వచ్చా యి.

జిల్లాలో పకడ్బందీగా అగ్రి స్టాక్' అమలు, రైతుల సేవల్లో పారదర్శకతే లక్ష్యం



జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావే శంలో కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతికతను జోడించి, రైతులకు ప్రభుత్వ పథ కాలు, సేవలను మరింత పారదర్శకంగా అందించేం దుకు ఉద్దేశించిన 'అగ్రిస్టాక్' ప్రాజెక్టును జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అగ్రిస్టాక్ అమలు, క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సవాళ్ల పరిష్కారంపై ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు

గిరిజన సంస్కృతికి ప్రతీక శ్రీ పద్మల్‌పురి కాకో జాతర

ఎంపీ గొడెం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

దండేపల్లి, నవంబర్ 05(ప్రజాజ్యోతి): ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేకంగా పాటుపడాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడెం నగేష్, ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు.



తెలంగాణ రాష్ట్రం చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం మరో 50 లక్షల నిధుల మంజూరు

ముఖ్యమంత్రి,మంత్రులకు అభినందనలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్

హర్షం వ్యక్తం చేసిన వివిధ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘాలు



ఖానాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి) గత ప్రభుత్వం హాయంలో వివిధ కుల సంఘాలకు స్థలాల తోపాటు నిధులను కేటాయించారు ఇందులో భాగంగా చాత్తాద శ్రీవైష్ణవ బీసీ కుల సంఘానికి సైతం ఎకరం స్థలంతో పాటు కోటి రూపాయలని మంజూరి గావించారని తెలంగాణ రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ తెలిపారు అయితే అదనంగా నిధులు భవన నిర్మాణానికి కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ తో పాటు సంఘ నాయకులు శ్రేయోభిలాషులు ప్రజా ప్రభుత్వాన్ని కోరిన మేరకు మరో 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రులకు గురువారం కృతజ్ఞతలు తెలిపింది ఈ సందర్భంగా మన ఆత్మగౌరవ భవనం సర్వే నెంబర్ 199 పీర్జాదిగూడ (శ్రీరంగనాథపురం) గ్రామం మేడిపల్లి మండలం లో ఇచ్చిన స్థలములో భవన నిర్మాణం కొరకు అనుమతి నిధులను, విడుదల చేయడం జరిగింది, గతంలో మనకు 1కోటి రూపాయలు కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే, అయితే మన రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ ముందు చూపుతో, అకుంఠిత కృషితో బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులతో, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో సంప్రదింపులు జరిపి 50లక్షలు పెంచడందింతో 1 కోటి 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్టు జీవో విడుదల చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జని కలిసి అధ్యక్షులు వేణుమాధవ్ పలుమార్లు కోరడంతో పాటు తో పాటు ప్రధాన కార్యదర్శి వెంకటయోగివెంకటేశ్వర్లు తో కలిసి వినతి పత్రాలు సమర్పించిన మేరకు పాలకమండలి సమిష్టి కృషి సహకారంతో ఈ ఘన విజాయాన్ని సాధించడం ఆనందంగా ఉందని రాష్ట్ర శాఖ పేర్కొంది తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల డివిజన్ మండలాల చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ పాలకమండలి కృషి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాయి ఈ పాలక మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి యావత్ రాష్ట్ర బంధువులు గర్వించ దగ్గ విషయమని దీపావళి పండుగ కానుకగా ప్రభుత్వం వ్యవహరించడం సంతోషకరం గా భావిస్తూ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎంపీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు జాతీయ బీసీ సంఘాల అధ్యక్షులు శ్రీమాన్ జాజుల శ్రీనివాస్ చేతుల మీదుగా జీవో చాత్తాద శ్రీవైష్ణ బంధువులకు అందజేయడం గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ అశ్వాపురం వేణుమాధవ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి బిక్కుమల్ల నిర్మల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమాన్ వెంకటయోగి వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి శ్రీమాన్ పరియూరి రవీందర్ రాష్ట్ర వివాహ పరిచయ వేదిక కార్యదర్శి శ్రీమాన్ వకులాభరణం సంతోషా ఆచార్యులు మహిళా కార్యదర్శి శ్రీమతి అయ్యవారి పుష్పాంజలి గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు శ్రీమాన్ తులసి జనార్దన్ స్వామి బంధువులు తదితరులు పాల్గొనడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాన్ అశ్వాపురంవేణుమాధవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు తెలిపారు

గిరిజన సంస్కృతికి ప్రతీక శ్రీ పద్మల్‌పురి కాకో జాతర







–ఎంపీ గొడెం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

దండేపల్లి, నవంబర్ 05(ప్రజాజ్యోతి):ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేకంగా పాటుపడాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడెం నగేష్, ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. దండారి ఉత్సవాలలో భాగంగా దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలోని శ్రీ పద్మల్‌పురి కాకో ఆలయంలో గురువారం నిర్వహించిన దండారి దర్బార్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రత్యేక ఆకర్షణగా గుస్సాడి నృత్యాలు..

అతిథులను ఆదివాసీల సంప్రదాయ వాయిద్యాలతో ఘనంగా ఆలయం వరకు తోడ్కొని వచ్చారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ వేడుకల్లో గిరిజనుల గుస్సాడి నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.

ప్రకృతికి దగ్గరగా ఆదివాసీల జీవనశైలి..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ.. చుట్టూ దట్టమైన అరణ్యం, కొండకోనల మధ్య ఆవాసం, ప్రకృతితో మమేకమైన జీవనశైలి ఆదివాసీల సొంతమని పేర్కొన్నారు. వారి సంస్కృతి, ఆచారాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఆదివాసీలు తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు.

రూ. 10 లక్షలు ప్రకటించిన ఎంపీ..

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వంతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎంపీ తన నిధుల నుంచి రూ. పది లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోట్నాక తిరుపతి, డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, సర్పంచ్ సంతపురి కళావతి, ఆర్జీపీఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కొమురం హన్మంతు, ఆదివాసీ సంఘం మండల అధ్యక్షుడు కనక జంగు, గౌరవ అధ్యక్షుడు కుడిమెత సోము, నాయకులు





లింగారావు, గోపాల్, మేస్రం రమేష్, అత్రం జలపతి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సర్వే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల, 5,నవంబర్ (ప్రజాజ్యోతి):పెండింగ్ సర్వే దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎ.ఓ., అన్ని మండలాల తహసిల్దార్లు, అధికారులు, సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్లతో సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సర్వే దరఖాస్తులు, సర్వే పనుల పురోగతి, జి.ఓ. నం. 76, 59 అమలు తీరు, ఎస్ఐఆర్ ప్రక్రియ, భూ భారతి, భూదాన్ భూములకు సంబంధించిన ఫైళు కోర్టు కేసులపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ప్రతి పనిని పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా పేకాటపై ప్రత్యేక నిఘా

పేకాట ఆడినా, ఆడించినా కఠిన చర్యలు తప్పవు

పేకాట స్థావరాలపై ప్రత్యేక బృందాలతో నిఘా

పేకాట నిర్వహణ, ప్రోత్సాహం, సహకారం అందించిన వారిపై చట్టపరమైన చర్యలు

సమాచారం అందించండి.. వివరాలు గోప్యంగా ఉంచుతాం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో ఎక్కడైనా పేకాట నిర్వహించినా, ఆడినా, ఆడించినా లేదా పేకాట స్థావరాలను ఏర్పాటు చేసి ఇతరులను ప్రోత్సహించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. పేకాటచట్ట విరుద్ధమైన కార్యకలాపమని, పేకాట నిర్వహణకు ఎలాంటి అవకాశం లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్ర త్యేక దృష్టి సారించి, ఎక్కడై నాపేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే దాడులు నిర్వహించి చ ట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నా, ఆడిస్తున్నా లేదా పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నట్లు తెలిసినా వెంటనే జిల్లా ఎస్పీ పర్యవే క్షణలో నిర్వహిస్తున్న మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 8712659973కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచు తామని తెలిపారు. ప్రజలం దరూ పోలీసులకు సహకరించి పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ దీపావళి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని సూ చించారు.పేకాటకు దూరంగా ఉండండి – – పండుగను ప్రశాంతంగా జరుపుకోండి.

- తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా దండారి ఉత్సవాలు




నేరడిగొండ నవంబర్ 05(ప్రజాజ్యోతి): ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు మరియు కళలను కాపాడుతూ భావితరాలకు అందించడం మనందరి ప్రథమ బాధ్యత అని యువ నాయకులు బైరి రాజేందర్ గారు పేర్కొన్నారు. గురువారం తిమ్మాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఆదివాసీ సంప్రదాయ దండారి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.ఈ సందర్భంగా గుస్సాడి నృత్యాలతో ఉత్సవ ప్రాంగణం మార్మోగింది ఆదివాసీ సంప్రదాయ వేషధారణలతో యువకులు చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో బైరి రాజేందర్ తో పాటు తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, గ్రామ పటేల్ మెస్రం సీతారాం, దేవరీ మారుతి, చింతగూడ సర్పంచ్ చిన్ను పటేల్, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గిరిజన సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ గుస్సాడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ద్వారా మన అస్తిత్వాన్ని చాటుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

వీరవెల్లి గ్రామంలో తెల్లవారు జామున 5 గంటల నుంచే బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం గుడుంబా అమ్ముతుండడంతో

అనేక కుటుంబాలు ఆరోగ్యపరంగా నష్ట పోతున్నాయని మహిళ లు, ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తు

అక్రమంగా వెలిసిన గుడుంబా,బెల్ట్ షాపు లను మూసివేయాలని కౌటాల ఎస్ఐ ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చునర్కర్ దిలీప్ ఫిర్యాదు:





నవంబర్ 5,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని కౌటాల మండలంలోని వీరవెల్లి గ్రామ పంచాయతీలో అక్రమ మద్యం విక్రయాలపై కౌటాల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) కు ఫిర్యాదు చేసిన వీరవెల్లి బిఆర్ఎస్ నాయకులు చునార్ కార్ దిలీప్, వీరవెల్లి గ్రామ ప్రజలు.గ్రామంలో తెల్లవారు జామున 5:00గంటల నుంచే అక్రమ గుడుంబా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విపరీతంగా విక్రయిస్తున్నారని దీనివల్ల అనేక కుటుంబాలు ఆరోగ్య పరంగా నష్ట పోతున్నాయని మహిళలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా,బెల్ట్ షాపులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు.ఈ మీరకు గ్రామంలో శాంతి భద్రతలను పరి రక్షించడంతో పాటు, ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నష్టపోకుండా చూడటం, యువతను దుష్ప్రభావాల నుంచి కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామస్తులు తెలిపారు.

వాంకిడిలో పాఠశాలలో 'సంకల్ప' పోస్టర్ ఆవిష్కరణ



నేరడిగొండ నవంబర్ 5 (ప్రజాజ్యోతి):విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన సంకల్ప కార్యక్రమ పోస్టర్‌ను వాంకిడి పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వివేకానంద్ కుమార్, డి ఆర్ పి జె. తానాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై సంకల్ప కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన 10 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అదనపు అభ్యాసం, వ్యక్తిగత బోధన, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను బలోపేతం చేస్తూ, 90 నుంచి 95 శాతం మంది విద్యార్థులు నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సర్పంచ్ ఆసిఫ్ ఖాన్‌కు ఘన సన్మానం



ఇచ్చోడ, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) గుజరాత్‌లోని కేవాడియా (ఏక్తా నగర్)లో ఇటీవల నిర్వహించిన జాతీయ ఐక్య తా దినోత్సవ వేడుకలకు ఆదిలాబాద్ జిల్లా నుంచి ఏకైక ప్రతినిధిగా హాజరైన ఇచ్చోడ మండలం బోరీగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్‌కు స్వగ్రామంలో ఘన స్వాగతం లభించింది. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతంగా తిరిగి గ్రామానికి చేరుకున్న ఆసిఫ్ ఖాన్‌ను గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ఎంతో ఆత్మీయంగా ఆహ్వానించారు. జిల్లానుంచి ఈ అరుదైన గౌరవాన్ని ద క్కించుకుని, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చి నందుకు గాను గ్రామస్థులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేవాడియాలో జరిగిన జాతీయ ఐక్యతాది నోత్సవంలో పాల్గొనడం, అక్కడ జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వీక్షించడం మరువలేని అనుభూతిని ఇచ్చిందని అన్నారు. తన పై నమ్మకంతో ఈ కార్యక్ర మానికి ఎంపిక చేసినందుకు, తిరిగి వచ్చిన తర్వాత ఇంతటి అభిమానాన్ని చాటిన గ్రామస్థులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకిటి బీమ్ రెడ్డి, కుంట రాజేశ్వర్ రెడ్డి, బద్దం వెంకట నరసింహా రెడ్డి, దేరే రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుంట ప్రవీణ్ రెడ్డి, బద్దం మచ్చేందర్ రెడ్డి, ఇట్టడి లక్ష్మారెడ్డి,బద్దం శరత్ రెడ్డి, కారోబారీ వెంకట స్వామి, మల్లన్న గ్రామ ప్రము ఖులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐదో తేదీ వచ్చినా ఖాతాల్లో జమకాని పెన్షన్!

దీపావళి పండుగ వేళ రిటైర్డ్ ఉద్యోగుల ఎదురుచూపులు

ఎస్‌బీఐ ధన్‌బాద్ నోడల్ బ్యాంకు నిర్లక్ష్యంపై పెన్షనర్ల ఆవేదన

మంచిర్యాల, 5, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి బొగ్గు గనుల్లో దశాబ్దాల పాటు కష్టించి పనిచేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ సకాలంలో అందకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన పెన్షన్, నవంబర్ 5వ తేదీ వచ్చినా ఖాతాల్లో జమ కాకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ నెల 8వ తేదీన దీపావళి పండుగ ఉండటంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు తమ నెలవారీ పెన్షన్‌పైనే ఆధారపడి మందులు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు, నిత్యావసరాలను తీర్చుకుంటున్నారు. పండుగ సమయంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాల్సిన వృద్ధులు తమకు రావాల్సిన పెన్షన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ఇతర జాతీయ బ్యాంకుల్లో పెన్షన్ ఖాతాలు కలిగిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతా వివరాలు, కేవైసీ, జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ తదితర పత్రాలన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ పెన్షన్ జమ కాకపోవడానికి కారణమేమిటని ప్రశ్నిస్తున్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) పెన్షన్ చెల్లింపుల వ్యవస్థలో నోడల్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ధన్‌బాద్ శాఖ బాధ్యత కీలకమైనది. వివిధ బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ అందేలా సమన్వయం చేయాల్సిన బాధ్యత నోడల్ బ్యాంకుపై ఉంది. అయినప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీన అందాల్సిన పెన్షన్ ఐదో తేదీ వరకు కూడా ఖాతాల్లో జమ కాకపోవడం నోడల్ బ్యాంకు పనితీరుపై అనేక సందేహాలకు తావిస్తోంది. పెన్షన్ అనేది పదవీ విరమణ చేసిన కార్మికులకు ఎవరూ ఇచ్చే దానం కాదు. అది వారి జీవితకాల శ్రమకు దక్కాల్సిన హక్కు. బొగ్గు గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి వెలుగులు అందించిన కార్మికులు తమ వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కోసం, ఇప్పుడు నెలవారీ పెన్షన్ కోసం కూడా ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ప్రతి నెలా పెన్షన్‌ను ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత తేదీన అన్ని పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, పెన్షన్ ఆలస్యానికి గల కారణాలను సీఎంపీఎఫ్, ఎస్‌బీఐ ధన్‌బాద్ నోడల్ బ్యాంకు అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇతర జాతీయ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న పెన్షనర్లకు కూడా సమాన ప్రాధాన్యతతో సకాలంలో చెల్లింపులు జరపాలని, దీపావళి పండుగకు ముందే పెన్షన్ అందేలా ఎస్‌బీఐ



ధన్‌బాద్ నోడల్ బ్యాంకు అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పండుగ పూట కూడా పెన్షన్ కోసం ఎదురుచూసే దుస్థితి నుంచి వృద్ధ పెన్షనర్లను కాపాడాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, రిటైర్డ్ ఉద్యోగి ఎం.డి. రఫీక్ అహమద్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం..

హాజరైన ఎఐఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి

మంచిర్యాల, 5, నవంబర్ (ప్రజాజ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటునందించడమే లక్ష్యంగా సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మంచిర్యాల పట్టణంలో నిర్వహించారు. హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఏఐఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు కోసం సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చేస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా ఉర్దూ మీడియంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యా సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం, పరీక్షల సన్నద్ధతకు



అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్నీ అఫాన్, సయ్యద్ సోహెల్, సమీర్, బబ్బు, గౌస్, షోయబ్, సయ్యద్ హబీబ్, మహమ్మద్ కలీం ఖాన్,



అబ్దుల్ ఖలీద్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యం.. ప్రతి విద్యార్థికి మెరుగైన భవిష్యత్తే ఆశయం అని నిర్వాహకులు తెలిపారు.

విశ్రాంత బొగ్గు కార్మికులకు పెన్షన్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం

ధన్‌బాద్ సీఎంపీఎఫ్ఓ కార్యాలయం నుంచి నిధులు విడుదల చేయాలి

ఐదు లక్షల మంది విశ్రాంత బొగ్గు కార్మికుల జీవితాలతో చెలగాటం వద్దు.. తక్షణమే పెన్షన్ చెల్లించాలి

హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) నాయకుడు రియాజ్ అహ్మద్

మంచిర్యాల, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): సింగరేణి, కోల్ ఇండియా సంస్థల్లో దశాబ్దాల పాటు కష్టపడి పనిచేసి పదవీ విరమణ పొందిన బొగ్గు గని కార్మికులకు నెలవారీ పెన్షన్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండటంపై విశ్రాంత ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని గోదావరిఖని (జీడీకే), కొత్తగూడెం, రామగుండం ప్రాంతాలకు చెందిన పలువురు పెన్షనర్ల ఖాతాల్లో సెప్టెంబర్, అక్టోబర్ 2026 నెలలకు సంబంధించిన పెన్షన్ జమ కాకపోవడంతో వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి ధన్‌బాద్‌లోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) ప్రధాన కార్యాలయం నుంచి అన్ని ప్రాంతాలకు పెన్షన్ నిధులు విడుదల చేయాలని హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) నాయకుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. స్థానిక గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయంలో విచారించగా, బ్యాంకుల స్థాయిలో ఎలాంటి సమస్య లేదని, ధన్‌బాద్ ప్రధాన కార్యాలయం నుంచి నిధులు అందకపోవడం వల్లే పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మరోవైపు, 2026 ఏప్రిల్ 1న లోక్‌సభలో అడిగిన అన్‌స్టార్డ్ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో సీఎంపీఎఫ్ఓ స్థాయిలో పెన్షన్ క్లెయిమ్‌లు పెండింగ్‌లో లేవని, పెన్షన్ క్లెయిమ్‌లను 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే, 2026 ఆగస్టు 31న సీఎంపీఎఫ్ఓ కమిషనర్ జారీ చేసిన సమాచారంతో పాటు, ఆగస్టు 19నాటి కార్యాలయ నోట్‌లో 2022 మార్చి యాక్చురియల్ మదింపు ప్రకారం కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ సుమారు రూ.48 వేల కోట్ల లోటులో ఉన్నట్లు పేర్కొనడం పెన్షనర్లలో ఆందోళనకు కారణమైందన్నారు. ఈ పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం, సీఎంపీఎఫ్ఓ అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. 60 నుంచి 80 ఏళ్ల వయస్సులో ఉన్న వేలాది మంది విశ్రాంత బొగ్గు కార్మికులకు పెన్షనే ప్రధాన జీవనాధారమని, వారిలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి నెలా ఐదో తేదీలోగా పెన్షన్ అందాల్సి ఉండగా, రోజుల తరబడి ఆలస్యం కావడం వల్ల మందులు, నిత్యావసరాలు, కుటుంబ ఖర్చులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎంపీఎఫ్ఓ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రాకు గురువారం వినతిపత్రం పంపుతూ పలు డిమాండ్లు చేశారు. ధన్‌బాద్ ప్రధాన కార్యాలయం నుంచి గోదావరిఖనితో పాటు అన్ని ప్రాంతాలకు తక్షణమే పెన్షన్ నిధులు విడుదల చేయాలని, పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితిపై బహిరంగ ప్రకటన చేసి పెన్షనర్లకు భరోసా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను (పీపీఓ) వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రతి నెలా ఐదో తేదీలోగా పెన్షన్ ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 1948 నుంచి బొగ్గు కార్మికుల సంక్షేమానికి సేవలందిస్తున్న సీఎంపీఎఫ్ఓ సంస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కమిషనర్ స్వయంగా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని రియాజ్ అహ్మద్ కోరారు. తీసుకున్న చర్యలను ఈ-మెయిల్ ద్వారా లేదా 0326-2230021, 0326-2223209 నంబర్ల ద్వారా తెలియజేయాలని వినతిపత్రంలో వివరించారు .

పొగమంచు నేపథ్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు

220కి పైగా వాహనాల తనిఖీ..

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు రూ.1.20 లక్షల జరిమానాలు

మంచిర్యాల, 5, నవంబర్ (ప్రజాజ్యోతి): చలికాలం నేపథ్యంలో ఉదయం వేళల్లో పొగమంచు అధికంగా కురుస్తున్నందున రహదారి ప్రమాదాల నివారణకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. మంచిర్యాల, శ్రీరాంపూర్, సీసీ నస్పూర్, కేతనపల్లి, మంచిర్యాల బైపాస్ రోడ్డు, గద్దెరగడి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాంగ్ పార్కింగ్ చేసిన లారీలు, ఇతర భారీ వాహనాలతో పాటు మొత్తం 220కి పైగా వాహనాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మొత్తం రూ.1,20,000 జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుత, చలికాలంలో పొగమంచు కారణంగా రహదారిపై దృశ్యమానత తగ్గి ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, ఇండికేటర్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. పొగమంచు అధికంగా ఉన్న సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, ముందు వెళ్తున్న వాహనానికి తగినంత దూరం పాటించాలని, అతివేగానికి దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా భారీ



వాహనాల డ్రైవర్లు రహదారి పక్కన నిర్లక్ష్యంగా వాహనాలను నిలిపివేయడం, రాంగ్ పార్కింగ్ చేయడం వంటివి చేయకూడదని స్పష్టం చేశారు. వాహనాలు మరమ్మతులకు గురైనప్పుడు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఏసీపీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

రైతులకు ముందస్తు సమాచారం అందించాలి..

రీ సర్వేతో భవిష్యత్తులో భూ సమస్యలకు చెక్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందించి, ప్రతి రైతు సర్వే సమయంలో తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్‌తో కలిసి గురువారం సర్వేయర్లకు జీఎన్ఎస్ఎస్ రోవర్లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. సర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి సంబంధిత రైతులకు ముందుగానే టామ్‌టామ్ ద్వారా విస్తృతంగా సమాచారం తెలియజేయాలని సూచించారు. భూముల రీ సర్వే ఖచ్చితత్వంతో నిర్వహించడం వల్ల భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలు, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు మొత్తం 12 జీఎన్ఎస్ఎస్ రోవర్లను అందజేశామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటి ద్వారా భూముల ఖచ్చితమైన కొలతలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బేలా మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే పాయల్ శంకర్

సదల్‌పూర్, సోన్‌కాస్, గ్రామాల్లో నూతన గ్రామపంచా యతీ భవనాలకు భూమి పూజ



బేల, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) బేలా మండలంలోని గ్రామాల అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం బేలా మండలంలోని సదల్ పూర్, సోన్‌కాస్, కోడ్సూర్ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవ నాల నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపా యాల కల్పనకు, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిధులు సమీకరిస్తూ ఆదిలాబాద్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అ భివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తు న్నామని తెలిపారు.బేలా మండలంలో సుమారు 500 ఎకరాల్లో ఇన్సూరెన్స్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్య మని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు అత్యంత ప్రాధా న్యత ఇస్తున్నామని, ఆదిలాబాద్ ప్రాంతానికి పరిశ్ర మలు, పెట్టుబడులు తీసు కురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే గ్రామా ల్లో బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ గిరిజన్ షెడ్స్ పథకం, ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా అన్ని గిరిజన ఆవాసాల్లో షెడ్ల నిర్మాణం చే పట్టేందుకు చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి, గిరి జన సంక్షేమం, యువతకు ఉపాధి కల్పన, రహదారులు, మౌలిక వసతుల మెరు గుదలే తన ప్రాధాన్యతలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ బేలా మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

పేద కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి

ఎమ్మెల్యే పాయల్ శంకర్

కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) పేద కుటుంబాల ఆడపడుచు పెళ్లిలకు ప్రభుత్వం ప్రా రంభించిన కళ్యాణ లక్ష్మి ఆ ర్థిక సహాయం ఎంతో దోహ దపడుతుందని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహా ల్‌లో నిర్వహించిన కళ్యాణ ల క్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ పాల్గొ ని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహా యం చెక్కులను అంద జేశారు.ఆదిలాబాద్ అర్బన్ 117 మందికి, ఆదిలాబాద్ రూరల్ -- 17 మందికి, సాత్నాల 9 మందికి, జైనద్ 5 మందికి మొత్తం 148 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ఆర్థికస హాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. లబ్ధిదారులకు చెక్కులు త్వరితగతిన అందేలా అధికారులు చొరవ తీ సుకొని, దరఖాస్తుల పరిశీలన, చెక్కుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల విషయంలో లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పేద కుటుంబాలు తమకు మార్తెల వివాహాల కోసం బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఉందని, అందువల్ల వివాహం జరిగిన 7 నుంచి 10 రోజుల్లోపు కళ్యాణలక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తాను ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన పేదలకు సకాలంలో అందించడ మే లక్ష్యంగా అధికారులు పని చే యాలని అన్నారు.

జనరల్ బాడీ సమావేశంలో అధికారులను నిలదీసిన సర్పంచ్

గ్రామ సమస్యలపై ప్రశ్నల వర్షం.. ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని హితవు



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): గ్రామ ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పారుపల్లి గ్రామ సర్పంచ్ తోగరు శ్రీనివాస్ ప్రశ్నించారు. జనరల్ బాడీ సమావేశంలో గ్రామ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందాల్సిన సేవలపై అధికారులను నిలదీశారు. గ్రామంలో నెలకొన్న సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించా ల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల తరఫున సమావేశంలో తన గళం వినిపిస్తూ, సమస్యలకు పరిష్కారం చూపే వరకు అధికారులను ప్రశ్నిస్తూనే ఉంటానని సర్పంచ్ తోగరు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

కొత్మీర్,దుబ్బగూడా గ్రామాల్లో పర్యటించిన దహేగాం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈఓ అప్రోజ్

గ్రామ ప్రథమ పౌరుడు(సర్పంచ్) సత్యనారాయణ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న రైతులకు ఆహ్వాన్

2019 ఫిబ్రవరి వరకు పట్టా పాస్ బుక్ పచ్చిన రైతులకుపీఎం కిసాన్ పథకం గురించి నివృత్తి:

పీఎం కిసాన్ పథకంలో ఎలాంటి సందేహాలు ఉన్న మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలి ఏఓ రామకృష్ణ:





నవంబర్ 5,దహేగాం ప్రజాజ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గంలోని దహేగాం మండలం కేంద్రంలో వ్యవసా య అధికారి రామ కృష్ణ, ఏఈఓ అఫ్రోజ్ మండల కేంద్రంలోని కొత్మీర్, దుబ్బాగుడా గ్రామాల్లో పర్యటిం చారు. గ్రామ (ప్రథ మ పౌరుడు) సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఆహ్వాన్ చేశారు. అనంతరం 2019 ఫిబ్రవరి వరకు పట్టా పాస్ బుక్‌లు పచ్చిన రైతులకు పిఎం కిసాన్ పథకంలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ... పీఎం కిసాన్ పథకంలో రైతులకు ఎలాంటి సందే హాలు ఉన్నా వ్యవసాయ శాఖ కార్యాలయానికి ఆఫీస్ టైంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్స్ మహేష్ రెడ్డి,స్వామి, రైతులు తదితరుల పాల్గొన్నారు.

నేడు (నవంబర్ 6న) బొగ్గు పెన్షనర్ల ఖాతాల్లో పెన్షన్ జమ...!

పెన్షనర్లు ఆందోళన చెందవద్దు.. అధికారుల నుంచి స్పష్టత వచ్చింది

అఖిల భారతీయ కోయిలా పెన్షనర్స్ మహాసంఘ్

మంచిర్యాల, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): బొగ్గు గనుల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వేలాది మంది రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులకు ఈ నెల ఒకటో తేదీన జమ కావాల్సిన నవంబర్ నెలవారీ పెన్షన్ గురువారం వరకు కూడా బ్యాంకు ఖాతాల్లో జమ కాకపోవడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. సాధారణంగా ప్రతి నెల మొదటి తేదీన అందాల్సిన పెన్షన్ ఐదో తేదీ దాటినా అందకపోవడంతో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నెలవారీ ఖర్చులు, వైద్య అవసరాలు, కుటుంబ పోషణ కోసం పెన్షన్‌పైనే ఆధారపడే వృద్ధులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అఖిల భారతీయ కోయిలా పెన్షనర్స్ మహాసంఘ్ (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) నాయకులు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. ఈ చర్చల్లో అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం నవంబర్ నెల పెన్షన్‌ను నవంబర్ 6వ తేదీన రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులందరి సంబంధిత బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు .ఈ మేరకు మహాసంఘ్ నాయకులు ఒక ప్రకటన విడుదల చేస్తూ పెన్షనర్లెవరూ ఆందోళన చెందవద్దని, నవంబర్ 6వ తేదీ వరకు వేచి ఉండాలని కోరారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో జరిగిన చర్చ ఆధారంగానే ఈ సమాచారాన్ని తెలియజేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెలా సక్రమంగా అందాల్సిన పెన్షన్ ఈసారి ఆలస్యం కావడంపై పెన్షనర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి జాప్యం పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

ఖానాపూర్ లో పలు దుకాణాలపై దాడులు చేసిన తూనికలు కొలతలశాఖా

8 వ్యాపార సంస్థ ల పై కేసులు నమోదు

జిల్లా అధికారి పి శంకర్ వెల్లడి



ఖానాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పలు దుకాణాల వ్యాపార సంస్థలపై తూనికలు – కొలతల (లీగల్ మెట్రాలజీ) అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు, దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఎనిమిది దుకాణాలపై కేసులు నమోదు చేసినట్టు జిల్లా అధికారి పి శంకర్ తెలిపారు సివిల్ సప్లై కమిసనర్ అధికారులు ఆదేశాల మేరకు తనికిలు నిర్వహించామని పట్టణంలోని 2,రైస్ మిల్స్,3 రైస్ షాపులు,2,కిరాణా షాపులు,1 మొబైల్ షాప్ లలో తనిఖీ లు నిర్వహించగా తూనికలు సరిగా లేవని,షాప్ లో ధర ల పట్టిక ప్లెక్సీ ఉండలని వాటిని ఉల్లంఘించిన వ్యాపార సంస్థల పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. శంకర్ తెలిపారు. వ్యాపారస్తులందరూ ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి తమ వ్యాపారాలను చేసుకోవాలని వినియోగదారులకు (కస్టమర్లకు) ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘించి ఇబ్బందులు కలిగించిన సహించేది లేదని స్పష్టం చేశారు

చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి

ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 5 ,(ప్రజాజ్యోతి) చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాల వారీగా చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వివరాలను సమీక్షించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని ఆదేశించారు.రానున్న రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా జరగాలని, ఎక్కడా నీటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని బోరుబావుల సమాచారాన్ని సేకరించాలని సూచించారు.జిల్లాలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మంజూరైన ఇళ్లు, పూర్తయినవి, నిర్మాణం లో ఉన్న ఇళ్ల వివరాలను ఈ సందర్భంగా సమీక్షించారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పీఎం శ్రీ పాఠశాలల నిర్వహణపై సమీక్షించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారి సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లాలని, జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, డిఈఓ భోజన్న, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ రైతు గర్జన సభ విజయవంతం చేయాలి

ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్



ఖానాపూర్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గద్దెనెక్కి మూడు సంవత్సరాలుకావస్తున్న ప్రజలకు రైతులకు ఎలాంటి లాభం చేకూర్చలేదని ఈ మేరకు నవంబర్ 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రైతు గర్జన సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న సభను విజయవంతం చేయాలని కోరారు ఈ మేరకు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్మల్ నియోజకవర్గ బాధ్యులు రాంకిషన్ రెడ్డి . మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ లతో కలిసి విలేకరుల సమావేశంలో భూక్యా జాన్సన్ నాయక్ వెల్లడించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరవు కాదని. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులకు ప్రభుత్వ విధానాలు, హామీల అమలులో జరుగుతున్న జాప్యమే కారణమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలని డిమాండ్ చేశారు

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

-మాసం లక్ష్మి సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

-పిల్లలను ఆరోగ్యంగా చూసుకోవడం తల్లితండ్రుల బాధ్యత

-శ్రీలక్ష్మి నరసింహ పిల్లల ఆసుపత్రి వైద్య నిపుణులు డా, ఎస్ నవీన్ రెడ్డి



బోథ్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్క తల్లి తండ్రులు తమ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలి అని పిల్లల వైద్య నిపుణులు ఎస్ నవీన్ రెడ్డి అన్నారు గురువారం పట్టణ కేంద్రం కి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నర్సింహా పిల్లల ఆసుపత్రి సహకారంతో లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరం ఉన్న మందులు మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ తరుపున ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ మాసం లక్ష్మి సొసైటీ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలిపారు. అలాగే చిన్న పిల్లల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు. అనంతరం పిల్లల వైద్య నిపుణులు నవీన్ రెడ్డి ప్రతి ఒక్క విద్యార్థికి పరీక్షలు నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలతో మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ముందుకెళ్లాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యాక్రమంలో ప్రధాన ఉపాధ్యా యురాలు రజిత ఉపాధ్యాయులు అనసూయ,బైరి సతీష్,బైరి నవ్యశ్రీ పంచాయితీ కార్యదర్శి అశోక్,బోథ్ మేజర్ గ్రామ పంచా యితీ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ,ఉప సర్పంచ్ విజయలక్ష్మి సన్నీ,వార్డ్ సభ్యులు షేక్ షాకీర్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లోస్రశే రాజశేఖర్ ,తౌటు అన్వేష్, ఆసుపత్రి సిబ్బంది శ్రవణ్ కుమార్ దుర్గ ప్రసాద్,సతీష్, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సోమన్ పెల్లి అరుణ్ రాజ్, సిలువేరి బన్నీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి





జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)

వి. రాములు

మంచిర్యాల, 5,నవంబర్ (ప్రజాజ్యోతి):ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు గురు వారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. నూతన డిజిటల్ విధానాలపై ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్.లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ ఆర్ ఎస్ లో ఒకసారి నమోదు చేసిన వివరాలను తిరిగి ఎడిట్ / డిలీట్ చేసే అవకాశం లేనందున, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సందేహాలను శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ





రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): కోటపల్లి మండలం బబ్బరచెల్క గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అసంపెల్లి రాజన్న కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. రాజన్న తండ్రి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు స్వర్గీయ అసంపెల్లి సమ్మయ్య తొమ్మిదో రోజు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. బబ్బరచెల్క సర్పంచ్ మూల ప్రదీప్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కోటపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్రాల మల్లయ్య చేతుల మీదుగా ఈ సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్, రామ్‌టెంకి పోచం, జిల్లా ప్రధాన కార్యదర్శి, షెట్పల్లి సర్పంచ్ మంత్రి గోపీకృష్ణ, కోటపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి శంకరయ్య, జిల్లా డీసీసీ కార్యదర్శి కొండు వెంకన్న, జిల్లా ఎస్సీ సెల్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గడ్డం సుమంత్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాయలింగు, రాజారం సర్పంచ్ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం సమ్మన్న, మండల కార్యదర్శి సారయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల తిరుపతి, ప్రశాంత్, కారాడ మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్ టౌన్ లోని నాగమ్మ చెరువులోకి నీటిని విడుదల చేసి చెరువులో వస్తున్న జలాలకు పూజలు నిర్వహించి చీరే, సారెలు సమర్పించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు

సిర్పూర్ (టి) ప్రథమ పౌరురాలు సర్పంచ్ ఓడ్డేటి నాగమణి, నానయ్య చొరవతో పుష్కర కాలం నాటి సమస్య పరిష్కారం అయింది:

12 సంవత్సరాల తర్వాత నాగమ చెరువులోకి చెక్ డ్యామ్ నుండి కాలువ ద్వారా నీటిని తరలిస్తున్నాం:

శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్ (టి):



నవంబర్ 5,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో నాగమ్మ చెరువులోనికి నీటి విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో బుధవారం నీటిని విడుదల చేశారు. చెరువులో వస్తున్న జలాలకు పూజలు నిర్వహించి చీరే, సారేలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ సిర్పూర్ (టి)సర్పంచ్ ఓడేటి నాగమణి – నాన్నయ్య చొరవతో పుష్కర కాలం నాటి సమస్య పరిష్కారమైందని అన్నారు.తద్వారా 12 సం.ల తర్వాత నాగమ్మ చెరువులోకి చెక్ డ్యాం నుండి కాల్వ ద్వారా నీటిని తరలించడం జరుగుతుందని తెలిపారు.చెరువు కింద ఉన్న 3,4 వేల ఎకరాల ఆయకట్టుకు వానా కాలంతో పాటు యాసంగిలో కూడా నీరు అందుతుందని తెలిపారు.నాగమ్మ చెరువు సుందరీకరణ కోసం టూరిజం కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసి, బ్యూటిఫికేషన్ చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడ్డేటి నాగమణి – నాన్నయ్య, జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధోని శ్రీశైలం ముదిరాజ్,ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వార్డు మెంబర్లు, మండల భాజపా అధ్యక్షులు లావణ్య, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మందమర్రిలో పోలీసుల వాహన తనిఖీలు.. 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.



నిబంధనలు ఉల్లంఘించిన మరో 43 మందికి ఈ-చలాన్లు.

మందమర్రి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 13 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. సరైన వాహన పత్రాలు లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం తదితర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 43 మంది వాహనదారుల కు ఈ-చలాన్లు విధించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 'ఉన్నతి విద్య' దోహదం







విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన వి ద్యను అందించి, వారిలో అ భ్యసన సామర్థ్యాలను పెం పొందించడంతో పాటు సర్వ తోముఖాభివృద్ధికి 'ఉన్నతి విద్య' కార్యక్రమం దోహదప డుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువా రం జిల్లా కేంద్రంలోని మసూ ద్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పా ఠశాల (బాలక్‌మందిర్) పీ ఎం శ్రీ పాఠశాలలో 'ఉన్నతి విద్య' కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతికి బాట విద్యతో ప్రయాణం -- అభ్యసనం, అభివృద్ధి, విజయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం అభినంద నీయమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పటిష్టమైన విద్యా పునాది కల్పిస్తే భవిష్యత్తులో ఉన్న త శిఖరాలను అధిరోహించ గలరని పేర్కొన్నారు. మారు తున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరి జ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయు లు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టు దలతో చదువుకుని నిర్దేశిం చుకున్న లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్ పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటిం చారు. పాఠ్యాంశాలపై వారి అవగాహనను పరీక్షించడంతో పాటు బోధనా విధానాలు, పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సందేహాలకు స మాధానాలిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి మాధవి, సెక్టోర ల్ అధికారులు లక్ష్మణ్, పా ఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా అగ్రి స్టాక్'
అమలు, రైతుల సేవల్లో పారదర్శకతే లక్ష్యం





జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావే శంలో కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతికతను జోడించి, రైతులకు ప్రభుత్వ పథ కాలు, సేవలను మరింత పారదర్శకంగా అందించేం దుకు ఉద్దేశించిన 'అగ్రిస్టాక్' ప్రాజెక్టును జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అగ్రిస్టాక్ అమలు, క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సవాళ్ల పరిష్కారంపై ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వ్యవసాయ రంగా నికి సంబంధించి మౌలిక డే టా నాణ్యతను మెరుగుప రచడం, భూ రికార్డులను స మగ్రంగా అనుసంధానం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ, ఫార్మర్ రిజిస్ట్రీ అప్‌డే షన్, జియో-రిఫరెన్స్ భూ రికార్డులతో డిజిటల్ క్రాప్ స ర్వేను పక్కాగా అమలు చే యాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని ప లు గ్రామాల్లో వంద శాతం డిజిటల్ క్రాప్ సర్వే పూర్త యిందని, సాంకేతిక సమ స్యలు ఉన్నచోట తప్పుల సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆధార్ లింకింగ్, ఈ-కేవైసీ, ఓటీపీ సమస్యల వల్ల రైతుల నమోదులో వస్తున్న ఆటంకాలను వేగంగా పరిష్క రించి ధ్రువీకరించిన ఫార్మర్ ఐడీ ద్వారా పారదర్శకంగా సేవలు అందేలా చూడాలన్నారు. సొంత భూమి లేని కౌలు రైతులకు, నాన్-డీఎస్ రైతులకు ఎదురవుతున్న గుర్తింపు సమస్యలను అధిగ మించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్రిస్టాక్ డేటా ఆధారంగా పంటల బీమా, మార్కెట్ సదుపాయాలు, లాజి స్టిక్స్ రైతులకు వ్యవసాయ రుణాలు సులభంగా అందేలా కన్సెంట్-బేస్డ్ డిజిటల్ విధానాలను రూపొందించాలని పేర్కొన్నారు క్షేత్రస్థా యి సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనల ను నవంబర్ 5 వ తేదీలోగా ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. సం బంధిత ప్రతిపాదనలు, టా స్క్‌ఫోర్స్ డాక్యుమెంట్లను అగ్రిస్టాక్ పోర్టల్‌లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విధిగా అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, డీఎంవో అధికారి గజానన్, సర్వే అం డ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్ర భాకర్, డీహెచ్ఎస్వో సందీ ప్, మార్క్‌ఫెడ్ డీఎం మహే ష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ అశోక్, సీపీవో వెంకట రమణ, ఇంచార్జి వ్య వసాయ శాఖ అధికారి శ్రీధ ర్, టెక్నికల్ ఏవో విశ్వామి త్ర, విశ్వనాథ్, ఈడియం రవి, సైంటిస్ట్ శ్రీధర్ చౌహాన్, రామ్ గోపాల్ వర్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ లో కలకలం

ఆదిలాబాద్ రిమ్స్ లో 4 వెంటిలేటర్ల చోరీ

ప్రతి వార్డులో సీసీ కెమెరా లు ఉన్న ప్రయోజనంసున్నా

ఇంటి దొంగలే ఈ పనికి ఒ డిగట్టారని అనుమానం

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రింగ్స్ డైరెక్టర్

విచారణ ప్రారంభించిన పో లీసులు

రిమ్స్ డైరెక్టర్ పై కలెక్టర్ ఆగ్రహం





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన మరువకముందే ఆదిలాబాద్ రిమ్స్‌లో మరో ఘటన చోటు చేసుకుంది. సినీ పక్కిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెంటి లే టర్లను దొంగలించడం కల కలం రేపుతోంది. ఆసుపత్రి లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ గార్డులు, పోలీసులు ఉన్న ప్పటికీ ఈ చోరీ జరగడం కలకలం రేపుతోంది. ప్రతి వార్డులోనూ సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడా నికి ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల జరిగిన వెంటి లీటర్ల చోరీ పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో భద్రతా వైఫల్యాలు మ రోసారి వెలుగులోకి వచ్చా యి. రోగుల ప్రాణాలు కాపా డాల్సిన ఆస్పత్రిలో ఏకంగా 4 వెంటిలేటర్లు చోరీకి గురి కావడం కలకలం రేపుతోం ది. సుమారు రూ.30 లక్షల విలువైన ఈ పరికరాలు మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం అనుమానాలకు తావి స్తోంది. గత నెల 30న రిమ్స్ రెండో అంతస్తులోని ఆర్ఎస్ఐసీ యూ–చెస్ట్ వార్డు నుంచి 2, టీబీ – సారీ వార్డు నుంచి మరో 2 వెంటిలేటర్లు చోరీకి గు రైనట్టు సమాచారం. ఘట నపై కొందరు అధికారులు విషయం బయటకు రాకుండా ప్రయత్నించారనే ఆరోప ణలు వినిపిస్తున్నాయి. సీసీ కెమెరాల్లో ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడ్డట్టు తెలువగా విధుల్లో ఉన్న 10 మంది అధికారులకు మెమోలు జారీ చేసి హెచ్చరించినట్టు సమాచారం. గతంలో నూ ఎంఐసీ యూ వార్డులో వెంటిలేటర్ల చోరీ, రోగుల సహాయకుల సెల్ఫోన్లు, ద్విచక్రవాహనా లు మాయంపై ఆరోపణలు ఉన్నాయి. ఈ తాజా ఘట నపై రిమ్స్ యాజ మాన్యం ఫిర్యాదు మేరకు ఆదిలాబా ద్ టూటౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్టు తెలిసింది. చోరీ వెనుక ఎవరిహస్తం ఉంది? ముందస్తు రెక్కీ జరిగిందా?లో పలి వ్యక్తుల సహకారం ఉందా? అన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

సిబ్బందికి మెమోలు జారీ

రోగులకు అత్యవసర సేవలు అందించాల్సిన పరికరాలు ఆస్పత్రిలోనే భద్రంగా లే కపోతే చికిత్సపై ప్రభావం పడే ప్రమాదం ఉందనే ఆందో ళన వ్యక్తమవుతోంది. భద్ర తా సిబ్బంది విధులపై అవ గాహన ఉన్నవారే చోరీకి పా ల్పడ్డారా? ఇంటి దొంగలే ఈ పనికి ఒడిగట్టారా.? ముందుగానే రెక్కీ నిర్వహించారా? లోపలి వ్యక్తుల సహకారం ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఘటన సమయంలో విధుల్లో ఉన్న డ్యూటీ వైద్యులు, హెడ్ నర్సులు, భద్రతా సి బ్బంది సహా పది మందికి రి మ్స్ అధికారులు మెమోలు జారీ చేసి తీవ్రంగా హెచ్చరిం చినట్టు తెలుస్తోంది. రిమ్స్ వెంటి లేటర్ల చోరీ ఇదే తొలి సారి కాదనే ఆరోపణలు ఉ న్నాయి. గతంలో ఎం ఐ సీ యూ వార్డులోనూ వెంటి లే టర్లు మాయ మైనట్టు సమా చారం. ఆఘటనను కూడా బయటకు రాకుండా తొక్కి పెట్టారనే విమర్శలు వినిపి స్తున్నాయి. వీటి తోపాటు రోగుల సహాయకుల సెల్ పోన్లు, ద్విచక్రవాహ నాలు ఆసుపత్రి ప్రాంగణంలో చోరీకి గురైనట్టు తెలుస్తోంది. వరుస ఘటనలు జరుగుతు న్నా భద్రతా వ్యవస్థలో మార్పు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు తలె త్తుతు న్నాయి.

పోలీసులకు పిర్యాదు చేశాం రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథో డ్

ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను వివరణ కోరగా వెంటిలేటర్ల చోరీపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. విధుల్లో ఉన్న 10 మందికి మెమోలు జారిచేశామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

డైరెక్టర్ పై కలెక్టర్ ఆగ్రహం

రిమ్స్ లో వెంటిలేటర్ల చోరీ పై కలెక్టర్ తీవ్రంగా స్పందిం చారు. ఇటీవల అగ్నిప్రమా దం సంబవించి చిన్నపిల్లలు చనిపోయిన ఘటన మరు వకముందే మరో పెద్ద చోరీ ఘటన జరగడం చర్చనీ యాంశంగా మారింది. గురు వారం రిమ్స్ ను సందర్శిం చిన జిల్లా కలెక్టర్ రాజర్షీ షా రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వెంటిలేటర్ల చోరీ జరగడం వెనుక ఎవరి హస్తం ఉందని ఆయన ఆరా తీసినట్లు తెలిసింది. ఇంటి దొంగలే ఈ ప నికి ఓడిగట్టి ఉంటారని నట్లు తెలుస్తోందని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జర పాలని ఆయన ఆదేశించినట్టు తెలిసింది.

గిరిజన సాంప్రదాయ దండారి ఉత్సవాలకు 1కోటి 50 లక్షలు



శ్రీ పద్మల్‌పురి కాకోబాయి అమ్మవారిని దర్శించుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి





ఖానాపూర్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గిరిజన దండారి ఉత్సవాలకు ఓ కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పద్మల్‌పురి కాకోబాయి అమ్మవారిని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పద్మల్‌పురి కాకోబాయి అమ్మవారు ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవమని, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొంది తమ మొక్కుబడులు తీసుకుంటారని తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఇటువంటి పుణ్యక్షేత్రాలు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దండారి గుస్సాడి కళాకారుల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేసిందని, మంజూరైన నిధులను ఈ వారంలోగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గుడిరేవు ప్రాంతంలో పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ తో కలిసి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పుష్కర ఘాట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గూడెం నగేష్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో పాటు పలువురు ప్రముఖ ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్ష





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఎల్ నినో నేపద్యంలో తాగు నీటి సరఫరా, మిషన్ భగీరథ పనులు, ఉపాధి హామీ, ఇందిర మ్మ ఇళ్లు, విద్యుత్ ఆదా, మీ ప్రమాణం యాప్ ద్వారా ఉద్యోగుల హాజరు, అంగన్వాడీ, వివో, గ్రామ పంచాయతీ భవన నిర్మా ణం, మొక్కల పెంపకం, తదితర కీలక అంశాలపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ముందుగా తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్షిస్తూ, గత ఏడాదితో పోలిస్తే ఈసారి భూగర్భ జలాలు పడిపోయినందున తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మిషన్ భగీరథ, ఇరిగేషన్ శాఖల అధికా రులను ఆదేశించారు. ప్రజలకు, మూగజీవాలకు తాగునీరు అందిం చడమే ప్రథమ ప్రాధాన్యతగా ఉం డాలని స్పష్టం చేశారు. నవంబర్ 15 నుంచి ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మండల స్థాయిలో సమావే శాలు నిర్వహించి, గ్రామాల్లోని తాగు నీటి వనరులు, విద్యుత్ సమస్యలు, మోటార్లు, పైప్‌లైన్ల లీకేజీలు, బోర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేప ట్టాలన్నారు. నీటి సరఫరా లో ఇబ్బందులు ఎదురైతే అధికారులే అందుకు బాధ్యులు అని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎం పీడీవోలు, ఏఈలు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనవసర విద్యుత్ వినియోగం కాకుండా, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యంతో పాటు విద్యుత్ ఆదా చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ నిధులను అనవసర ఖర్చులకు వినియోగించ వద్దని, వీధి దీపాల విద్యుత్ ఆదా కోసం కేవలం 'మూడో వైరు అనుసంధానానికి మా త్రమే నిధులు వెచ్చించాలని స్పష్టం చేశారు. ఈ థర్డ్ వైర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణ మే పూర్తి చేయాలని, లక్ష్యా లు చేరుకోని వారికి నోటీసు లు జారీ చేయాలని ఆదేశిం చారు. అలాగే, విద్యుత్ షా క్ వంటి ప్రమాదాలకు తావి వ్వకుండా, గ్రామాల్లో శిథి లావస్థలో ఉన్న, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను వెంట నే గుర్తించి మార్చాలన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని, డిసెం బర్, జనవరి మాసాల నాటి కి కూలీల హాజరు శాతం కచ్చితంగా పెంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులను నవంబర్, డిసెంబర్ నాటికి వంద శాతం పూ ర్తి చేయాలని దిశానిర్దేశం చే శారు.ఇందిరమ్మ ఇళ్ల మం జూరు కోసం దరఖాస్తు చేసు కున్న లబ్ధిదారులకు సంబం ధించి వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించా రు. అలాగే, జిల్లా వ్యాప్తంగా పశువులు, గొర్రెలకు వ్యాక్సి నేషన్ ప్రక్రియను వంద శా తం పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. పశువుల మే త కోసం పశుగ్రాసం పెంప కంపై ప్రత్యేక దృష్టి సారించా లని తెలిపారు.ప్రభుత్వ ఉ ద్యోగులందరూ విధిగా 'మీ ప్రమాణం' మొబైల్ యాప్ ద్వారానే ఫేషియల్ అటెండె న్స్ నమోదు చేసేలా పక డ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని కార్యాలయాల పరిధి ని గూగుల్ మ్యాప్స్ ద్వారా జియో ఫెన్సింగ్ చేయాలని, అడ్మిన్ లాగిన్ ద్వారా ఉద్యో గుల వివరాలను నమోదు చేసి ప్రతి ఒక్కరూ కచ్చితం గా యాప్ లోనే హాజరు వే సేలా చూడాలని స్పష్టం చే శారు.జిల్లాలోని ఇరిగేషన్ కె నాల్స్, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు, పూడికతీత పనులకు ఉపా ధి హామీ నిధుల కింద అంచ నాలు రూపొందించి, వేసవి కి ముందే డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించా రు. మంజూరై ఇంకా ప్రారం భం కాని గ్రామ పంచాయతీ, వైకుంఠధామాలు తదితర పనులను వెంటనే రద్దు చేసి అవసరమైన చోట కొత్త ప్రతి పాదనలు పంపాలని, అలా గే నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడీ భవనాలను డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు నీటి సమస్యల పరిష్కారానికి సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలను పెద్ద ఎత్తున ప్రో త్సహించాలన్నారు. ఈ స మీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ రవి, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మిల్కా, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రవణ్ కుమార్, హౌసింగ్ పీడీ శంకర్, భూగర్భజల శాఖ ఏ డీ సతీష్ కుమార్, జిల్లా ప శుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డీపీఓ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ శి వరామ్, గిరిజన సంక్షేమ శా ఖ ఈఈ తనాజీ, ఈడీఎం రవి, వివిధ మండలాల త హసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సీడీపీఓలు, వి ద్యుత్ శాఖ ఏఈలు, ఇతర జిల్లా స్థాయి, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనకు వ్యక్తిత్వ వికాస శిక్షణ దోహదం







జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) విద్యార్థులు చిన్నతనం నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దే శించుకుని, క్రమశిక్షణ తో చదువుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. పట్టుదల, సానుకూల దృక్పథం అలవర్చు కుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. గురువారం మావల మండల కేంద్రంలోని కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 'ఇన్ స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండే షన్' ఆధ్వర్యంలో నిర్వహిం చిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థి నులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం తల్లి దండ్రులు పడుతున్న కష్టా లు, చేస్తున్న త్యాగాలను ఎ ల్లప్పుడూ గుర్తుంచుకో వా లని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పే ర్కొన్నారు. మనసులోని భ యాలను వీడి ఆత్మవి శ్వా సంతో ముందడుగు వేస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని తెలిపారు.జీవితంలో లక్ష్య నిర్దేశం,మా నవతా విలువలు, వేదికపై మాట్లాడే భయాన్ని అధిగ మించడం, సానుకూల ఆలో చనా విధానం, జ్ఞాపకశక్తిని పెంపొందించే మెమరీ టెక్నిక్స్ తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇలాంటి శిక్షణ తరగతులను సద్వినియో గం చేసుకుని తమలోని ప్ర తిభను వెలికితీసుకోవాలని సూచించారు.అనంతరంఆరోగ్య పాఠశాల కార్యక్ర మంలో భాగంగా విద్యార్థినుల ఆరోగ్య వివరాలతో రూపొందించిన హెల్త్ ప్రొఫైల్ పు స్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి సాధన, కేజీబీవీ ప్రత్యేకాధికారి సువర్ణ, సెక్టోరల్ అధికారి సరిత, ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డై రెక్టర్లు రంజిత్, రాము, సుధాకర్, వైద్యులు, ఉపాధ్యా యులు, విద్యార్థినులు సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల చున్నంబట్టివాడ కమ్యూనిటీ హాల్ విస్తరణకు రూ.50 లక్షలు కేటాయించాలి

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ గడ్డం విజ్ఞప్తి

మంచిర్యాల, 5,నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలో ఉన్న ప్రస్తుత కమ్యూనిటీ హాల్‌ను విస్తరించేందుకు ఎంపీ ల్యాడ్స్ (ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం) నిధుల నుంచి రూ.50 లక్షలు కేటాయించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణ గడ్డం కోరారు. ఈ మేరకు గురువారం 2026 మార్చి 5న ఢిల్లీలో లేఖ నంబర్ 1051 ద్వారా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. చున్నంబట్టివాడలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఇప్పటికే ఉన్న కమ్యూనిటీ హాల్‌కు అదనపు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విస్తరణ పనులకు అవసరమైన స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని, స్థానిక ప్రజలు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభం కావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కమ్యూనిటీ హాల్ విస్తరణ పూర్తయితే సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు మరింత అనువైన స్థలం అందుబాటులోకి వస్తుందని వివరించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం





చేకూరుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి సుమారు రూ.50 లక్షలు కేటాయించేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతిపాదిత పనులకు ఆమోదం తెలిపి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఎంపీ వంశీకృష్ణ గడ్డం కోరారు.

ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి







అర్హులైన లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీ పథకాలు చేరాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ ,(ప్రజాజ్యోతి)బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రుణ, సబ్సిడీ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బ్యాంకింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు మరింత చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందించే రుణాలను అర్హులకు సకాలంలో మంజూరు చేయాలని, తద్వారా ప్రజల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడాలని అన్నారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ప్రతికూల పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రుణాలు, ఇతర సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం రూపొందిస్తున్న విధానాలు, పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా రైతులకు మారటోరియం అంశంపై స్పష్టమైన అవగాహన కల్పించి, వారికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బీఐ ఏజీఎం రాములు, నాబార్డు డీడీఎం అబ్దుల్ రవూఫ్, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంసీ నుంచి అదనంగా 21 పీజీ వైద్య సీట్లు మంజూ రు

ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మొత్తం 90కి చేరిన పీజీ సీట్లు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు నేషనల్ మెడి కల్ కమిషన్ (ఎన్ఎంసీ) తా జాగా అదనంగా 21 పీజీ వై ద్య సీట్లు మంజూరు చేసిం దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ వైద్య విభా గాల్లో కొత్తగా సీట్లు మంజూ రు కావడంతో కళాశాలలో పీజీ వైద్య సీట్ల సంఖ్య మొ త్తం 90కి చేరిందని వెల్లడించారు. ఈ అదనపు సీట్ల మంజూరు జిల్లాలో వైద్య విద్య అభివృద్ధికి, నిపుణు లైన వైద్యుల తయారీకి మ రింత దోహదపడు తుందని పేర్కొన్నారు.

విభాగాల వారీగా మంజూరైన అదనపు పీజీ సీట్లు

పీడియాట్రిక్స్ -- 4, సైకియా ట్రీ -- 3, రేడియాలజీ -- 2, ప్రసూతి, స్త్రీ వైద్య విభాగం -- 4, ఆర్థోపెడిక్స్ -- 2 ఈ ఎ న్‌టీ 6, చొప్పున మంజూ రయ్యాయని వివరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల అ భివృద్ధికి, పీజీ సీట్ల మంజూ రుకు కృషి చేసిన వైద్య కళా శాల అధికారులు, వైద్యులు, సంబంధిత శాఖల ప్రతి నిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తు లోనూ వైద్య విద్యా ప్రమా ణాలను పెంపొందించడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఇంటి వెనుక బాత్రూంలో గంజాయి మొక్క పెంపకం

గంజాయి మొక్కను గుర్తించి స్వాధీనం చేసుకున్న బోథ్ పోలీసులు

నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు

బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం



బోథ్, నవంబర్ 5,(ప్రజా జ్యోతి) బోథ్ మండలం సోనాల గ్రామంలో ఒక వ్యక్తి తన ఇంటి వెనుక ఉన్న బహిరంగ బాత్రూ మ్ ప్రదేశంలో గంజాయి మొక్కను పెంచుతున్న ట్లు అందిన విశ్వస నీయ సమాచారం మే రకు బోథ్ పోలీసులు తనిఖీలు నిర్వహించా రు.ఈ తనిఖీలలో సోనాల గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి వెనుక పెరట్లో ఒక గంజాయి మొక్కను గుర్తించారు. పరిశీలించి అది గంజాయి మొక్కగా నిర్ధారించారు. మొక్కను స్వాధీ నంచే సుకొని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుని అరె స్టు చేయడం జరిగింది.నిందితుడు గతంలో గంజాయి సేవించే అలవాటు ఉండటంతో గంజాయి విత్తనాలను సేకరించి, డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రహస్యంగా మొక్కను పెంచుతున్నట్లు విచారణలో వెల్లడించాడు. ఈ ఘటనపై నిం దితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.నిందితుడుచౌహాన్ జైపాల్ సింగ్ (44), నారాయణ్ సింగ్, సోనాల గ్రామం, బోథ్ మండలంగా వివరించారు.